RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి


తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -266 పేజీలు - 08 వెల - 04/- గురువారం 31 జూలై 2025

# టెక్ దిగ్గజాలతో బాబు బిజి బిజీ

## ఏపీలో పెట్టుబడులకు ఆహ్వానం





**సింగపూర్ పర్యటనలో నాలుగో రోజు**

**సీఎం చంద్రబాబు వరుస భేటీలు**

**సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం బిజీబిజీ**

**కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్, మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్**

**టెమసెక్ హెూల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశం**

సింగపూర్ **జూలై, 30 ఆంధ్ర ప్రగతి :**
సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటనలో బిజీబిజీగా ఉంది. ఇవాళ నాలుగో రోజు పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్, టెమసెక్ హెూల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశమయ్యారు.రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రీయల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరిశంకర్ నాగభూషణంలతో సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు.అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ పార్కుల ఏర్పాటుకు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు అవకాశం ఉందని సమావేశంలో చంద్రబాబు వివరించారు. తమ సంస్థ నుంచి పెట్టుబడులు పెట్టేందుకు ఏపీని ప్రాధాన్యత కలిగిన రాష్ట్రంగా పరిగణిస్తామనిమిగతాది 2లో...

# ఉగ్రవాదం వీడితేనే పాక్‌కు సింధుజలాలు



◆ కీలక ప్రకటన చేసిన విదేశాంగ మంత్రి జై శంకర్

◆సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని వెల్లడి

◆నీరు, రక్తం కలిసి ప్రవహించవని పునరుద్ఘాటన

◆నెహ్రూ హయాంలో జరిగిన తప్పిదాలను మార్చవచ్చని మోదీ నిరూపించారని వ్యాఖ్య

**జూలై, 30 ఆంధ్ర ప్రగతి :**
పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత కొనసాగుతోందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. నీరు, రక్తం కలిసి ప్రవహించలేవని ఆయన పునరుద్ఘాటించారు. బుధవారం నాడు రాజ్యసభలో ఆయన మాట్లాడుతూ, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని విడనాడే వరకు ఈ నిలిపివేత కొనసాగుతుందని తేల్చి చెప్పారు.
సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో అధికారంలో ఉన్న పాలకులు భారత రైతుల ప్రయోజనాల కంటే పాకిస్థాన్ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన విమర్శించారు. మిగతాది 2లో...

# మరో ఎన్‌కౌంటర్...

**జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతం**

**పూంచ్ సెక్టార్‌లో ఉదయం ఎన్‌కౌంటర్**

**ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో భద్రతా దళాలు కాల్పులు**

**ఇద్దరు ముష్కరులు హతం.. వారు లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాదులుగా అనుమానం**



2లో.



## నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎఫ్16...

**విజయవంతంగా కక్ష్యలోకి 'నైసార్'**

**నాసా, ఇస్రో సంయుక్తంగా రూపొందించిన ఉపగ్రహం నైసార్**

**నైసార్ ను మోసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్16**

**ప్రయోగం విజయవంతమైందన్న ఇస్రో**

అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో సంయుక్తంగా రూపొందించిన నైసార్ ఉపగ్రహాన్ని మోసుకుంటూ, భారత వాహన నౌక జీఎస్ఎల్వీ-ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది.మిగతాది 2లో...

# భారత్‌పై 25 శాతం సుంకాలు



**ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించిన ట్రంప్**

**అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్న ట్రంప్**

**మిత్ర దేశమైనప్పటికీ భారత్‌తో వ్యాపారం తక్కువేనని వెల్లడి**

**జూలై, 30 ఆంధ్ర ప్రగతి :**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై చర్యలు చేపట్టారు. భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు. అమెరికా వస్తువులపై భారత్ అధిక సుంకాలు విధిస్తోందని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.మిగతాది 2లో...

# ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయండి

**సింగపూర్ లో మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ను సందర్శించిన మంత్రి నారా లోకేశ్**

**వరుస భేటీలతో నారా లోకేశ్ ఫుల్ బిజీ**

**పలు టెక్ కంపెనీల ప్రముఖులతో సమావేశాలు**



2లో.



# 12 బాక్సుల్లో రూ.11 కోట్లు

2లో.

**శంషాబాద్ సమీపంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్ లో సిట్ అధికారులు సోదాలు**

**ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో హైదరాబాద్ నగరంలోని సోదాలు**

# భారత్‌కు సునామీ ముప్పు లేదు..

**భూకంపం తీవ్రతతో రష్యా, జపాన్, అమెరికా తీర ప్రాంతాలను తాకిన సునామీ**

**భారత్‌కు కూడా సునామీ ముప్పు పొంచి ఉందా? అన్న అనుమానాలు**

**భారత్‌కు ఎలాంటి సునామీ ముప్పు లేదని ఇన్‌కాయిస్ స్పష్టీకరణ**



2లో.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 31 జూలై 2025

# లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ గా నిజాముద్దీన్.

**నంద్యాల, సేవా ప్రగతి, బేతంచెర్ల, ఆదోని క్లబ్బులతో కూడిన జోన్ కు చైర్మన్ గా నిజాముద్దీన్.**

**గత సంవత్సరం నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా చేసిన విశిష్ట సేవలను గుర్తించి జోనల్ చైర్మన్ గా నియమించిన లయన్స్ జిల్లా గవర్నర్ గోపాలకృష్ణ.**

**అభినందించిన ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ ల సమాఖ్య మాజీ చైర్మన్ ఏ.వి.ఆర్. ప్రసాద్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ.**

**లయన్స్ క్లబ్ ల ద్వారా సేవల పరిధి విస్తృతం చేస్తాం: నిజాముద్దీన్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 30:** రాయలసీమ,నెల్లూరు జిల్లాలలో ఉన్న లయన్స్ క్లబ్ ల తో ఏర్పడిన 316 జె. జిల్లా గవర్నర్ ఇల్లూరి గోపాలకృష్ణ నంద్యాల లయన్స్ క్లబ్ కు చెందిన నిజాముద్దీన్ ను జోనల్ చైర్మన్ గా నియమించారు. గత సంవత్సరం నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా చేసిన విస్తృత సేవలు గుర్తించి నంద్యాల, నంద్యాల సేవా ప్రగతి, బేతంచర్ల, ఆదోని లయన్స్ క్లబ్బులతో కూడిన జోన్ కు నిజాముద్దీన్ ను చైర్మన్ గా ఎంపిక చేశారు. జోన్ లో ఉన్న క్లబ్బులలో సేవలను నిజాముద్దీన్ పర్యవేక్షించడం జరుగుతుంది. ఈ సందర్భంగా నిజాముద్దీన్ మాట్లాడుతూ జోన్ చైర్మన్ గా అవకాశం కల్పించిన లయన్స్ జిల్లా గవర్నర్ గోపాలకృష్ణ, నంద్యాల లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు ఏవిఆర్ ప్రసాద్, డాక్టర్ రవి కృష్ణ,డాక్టర్ సహదేవుడు లకు ధన్యవాదాలు తెలిపారు. జోన్ లో ఉన్న క్లబ్బులలో సేవలను విస్తృతం చేయడానికి కృషి చేస్తామన్నారు.

# భూ కేటాయింపులలో ప్రభుత్వ మార్గదర్శకాలు పక్కాగా పాటించాలి.


**జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్.**



**ఆంధ్ర ప్రగతి సంజామల/నంద్యాల, జూలై 30:** అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి భూమి కేటాయింపులు చేసే సందర్భంలో ప్రభుత్వ మార్గదర్శకాలను, నియమ నిబంధనలను పక్కాగా పాటించాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సంజామల మండలం నొస్సం గ్రామంలో ఎకరూన్ కంపెనీకి భూమి కేటాయింపు అంశంలో అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో జేసి పర్యటించారు. ఈ సందర్భంగా సదరు కంపెనీ ప్రతిపాదనలు, కేటాయించాల్సిన భూమి విస్తీర్ణం, వాటికి గల సాధ్యాసాధ్యాలు, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ఏమిటి, పాటించాల్సిన నియమ నిబంధనలు తదితరాలను అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అక్కడి మ్యాపులను కూడా జేసి పరిశీలించారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, సంబంధిత రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు పార్లమెంట్ కఠిన చట్టం చేయాలి.

**మహిళలను అవమానించిన, అసభ్య, అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 30:** మహిళలను అవమానించిన, అసభ్య, అనుచిత వ్యాఖ్యలు చేసిన, దౌర్జన్యం చేసిన మహిళలకు రక్షణ కల్పించేందుకు పార్లమెంట్ ప్రత్యేకమైన, కఠిన చట్టం తీసుకువచ్చి శిక్షించాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో కోరారు. టిడిపి శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే చేసిన దుర్మార్గపు వ్యాఖ్యల గురించి, ఆంధ్రప్రదేశ్ లో అధికారపార్టీ మహిళా ప్రజా ప్రతినిధులపై వై ఎస్ ఆర్ సి పి నాయకులు చేస్తున్న అసభ్య, అనుచిత పదజాలం పై బుధవారం లోక్ సభ జీరో అవర్లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడారు. స్త్రీలపై దౌర్జన్యం ఇక సహించేది లేదని, న్యాయం తక్షణమే జరగాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లారు.లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు మహిళలను గౌరవిస్తూ అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించి ప్రోత్సహిస్తున్నారని, 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ చట్ట సభల్లో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారని, అయితే మహిళలకు రక్షణగా పార్లమెంట్ ద్వారా కఠిన చట్టం తెచ్చి మహిళలను కించపరిచినా, దౌర్జన్యం చేసినా, అసభ్య, అనుచిత వ్యాఖ్యలు చేసిన వారికీ వెంటనే కఠిన శిక్ష పడేలా చూడాలని ఆమె కోరారు. మొదటగా జన్మనిచ్చింది కూడా మహిళా అని మరువరాధాని పురుషులను కోరారు. ఏ రంగాలలో మహిళలు తక్కువ కాదని, మానసికంగా మహిళలు బలవంతులని, దేశ ప్రగతిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదన్నారు.న్యాయస్థానాల్లో, కార్యనిర్వాహక వర్గంలో, రాజ్యాంగ నిర్మాణంలో, అన్ని చట్ట సభల్లో, దేశ ప్రగతిలో మహిళలు తమ ప్రతిభను, శక్తి సామర్థ్యలను చూపిస్తున్నారని, ప్రజాస్వామ్యం శక్తి వంతం చేయడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పార్లమెంట్ దృష్టికి తీసుకొచ్చారు. పురుషుల కంటే అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని అనేక సందర్భాల్లో నిరూపణ అయిందన్నారు. ఒక మహిళా ప్రజా ప్రతినిధిగా, ఒక చెల్లిగా, ఒక భార్యగా, ఒక తల్లిగా మహిళలపై జరుగుతున్న భౌతికంగా, మానసిక దాడులను, అనుచిత, అసభ్య వ్యాఖ్యలను నిశ్శబ్దంగా భరించకూడదని, ప్రత్యేకించి ప్రజా జీవితంలో ఉన్న మహిళలపై అసభ్య పదజాలం వాడకుండా కట్టడి చేయాలని తాను పార్లమెంట్ దృష్టికి అనుమతితో తీసుకొని వచ్చానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## అంగన్వాడి టీచర్ పోస్టులలో అర్హతలు కలిగిన ఆయాలను నియమించాలి.




**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 30:** డోన్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్టులలో అర్హతలు కలిగిన ఆయాలను నియమించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.షేబారాణి,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,పట్టణ అధ్యక్షులు నక్కిశ్రీకాంత్, అంగన్వాడీ యూనియన్ డోన్ సెక్టార్ అధ్యక్షులు సులోచనమ్మ డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నందు సిడిపిఓ షంషాద్ బేగం గారికి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సిఐటియు చేసిన పోరాట ఫలితంగా ఆయాలకు ప్రమోషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని ఆ జీవో ప్రకారం అర్హతలు కలిగిన ఆయాలను టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న అంగన్వాడి సెంటర్ల నందు నియమించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శకుంతల,ఈశ్వరమ్మ,తిప్పమ్మ,శోభారాణి,దేవమ్మ, పరమేశ్వరి,ఐద్వా నాయకురాలు షమీం బేగం,అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు సుమలత,రహమద్ బి, యశోద తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ లబ్ధి కోసం ఇన్ యాక్టివ్ ఉన్న రైతుల ఖాతాలను వెంటనే పునరుద్ధరించండి.

**ఎన్పిసిఐ ఖాతాల మ్యాపింగ్ తప్పనిసరి. పెండింగ్ ఈ-కెవైసిని తక్షణం పూర్తి చేయాలి. అర్హులైన రైతులు.. ఒక్కరు కూడా మిస్ కారాదు.**

**అన్నదాత సుఖీభవ అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి.జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు.**

**నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించండి. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై, 30 :** అన్నదాత సుఖీభవ లబ్ధి కోసం ఇన్ యాక్టివ్ ఉన్న రైతుల ఎన్పిసిఐ ఖాతాలను వెంటనే పునరుద్ధరించుకునేలా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అన్నదాత సుఖీభవ, యూరియా లభ్యత అంశాలపై రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 2వ తేదీన రాష్ట్రంలో ఉన్న రైతులకు ఆర్థిక స్వాలంబన కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా చేయూత ఇవ్వడం జరుగుతోందన్నారు. జిల్లాలో సుమారుగా 2.07 లక్షల మంది రైతులకు ఉన్నారని, అందులో 1.97 లక్షల మందికి ఈకెవైసి, ఎన్పిసిఐ ఖాతాలు మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. మిగతా రైతులకు కూడా వెంటనే ఈకెవైసి, ఎన్పిసిఐ మ్యాపింగ్ అయ్యేలా చూడాలని రెవెన్యూ, వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకంనకు సంబంధించి నగదు లబ్ధి రైతుల ఖాతాలో జమ చేసేలా అనునిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. జిల్లాలో వివిధ మండలాలలో ఇంకను 2,463 రైతులకు ఈకెవైసి పెండింగ్ ఉన్నాయని తక్షణం వాటిని పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఎన్పిసిఐ ఇన్ ఆక్టివ్ మరియు నాట్ మ్యాపింగ్ కు సంబంధించి దాదాపు 6వేల మంది ఉన్నారు. స్థానిక బ్యాంకర్ల తో మాట్లాడి ఎక్కడైతే రైతుకు ఖాతా ఉంటుందో ఆ బ్యాంకులో వారి ఆధార్ నంబరు, ఫోన్ నంబరు, ఖాతాకు మ్యాపింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొలిమిగుండ్ల, మిడ్తూరు, ప్యాపిలి, డోన్, ఆళ్లగడ్డ, ఉయ్యాలవాడ, అవుకు, గోస్పాడు, చాగలమర్రి, పాణ్యం, బనగానపల్లె, రుద్రవరం, సిరివెళ్ల, సంజామల మండలాలలో ఎక్కువ శాతం పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన బ్యాంకులలో యాక్టివ్ చేయించడంతోపాటు, ఎన్పీసీఐ పోర్టల్ లో డేటా అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, వాటిని అవసరం మేరకు మాత్రమే వినియోగించుకోవాలని కలెక్టర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 700 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, వాటితోపాటు ఇంకా అదనంగా 1300 మెట్రిక్ టన్నుల యూరియా కూడా జిల్లాకు వస్తోందని, ఇదంతా రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అదేవిధంగా నానో యూరియా పై కూడా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఒక బ్యాగ్ యూరియా అర్థ బాటిల్ నానో యూరియాకు సమానమన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించి నానో యూరియా వినియోగం దిశగా రైతులను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ కు సంబంధించిన అర్జీలను కూడా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు అందజేసే యూరియాల వివరాలను తప్పనిసరిగా ఈ పాస్ యంత్రంలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులను అందజేసి వారిని ప్రోత్సహించే దిశగా కృషి చేయాలన్నారు.ఈ టెలి కాన్ఫరెన్స్లో జెసి సి. విష్ణు చరణ్, ఆర్డీవోలు తాసిల్దార్లు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, మార్క్ఫెడ్, ఎల్డీఎం, సంబంధిత మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు ఆనం, బీసీ.







**ఆంధ్ర ప్రగతి కొలిమిగుండ్ల జులై 30:** బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్లలో శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానం పునరుద్ధరణ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఆలయ మర్యాదల మేరకు పురోహితులు ప్రత్యేక స్వాగతం పలికారు. అనంతరం కొలిమిగుండ్లలో రామ్ కో సిమెంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో రూ. 7.5 కోట్లతో జీర్ణోద్ధరణ పనులు పూర్తి చేసుకున్న శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయంలో కుంభాభిషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి పాల్గొని ప్రత్యేకంగా పూజలు నిర్వహించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి బీ సీ ఇందిరమ్మ దంపతులు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో పాటు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి %-% బీ సీ ఇందిరమ్మ దంపతులకు వేదాశీర్వచనం అందించి, పురోహితులు శ్వేత వస్త్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామ్ కో సిమెంట్ ఛైర్మన్ పీ.ఆర్ వెంకటరామ రాజ, బనగానపల్లె నియోజకవర్గం కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు, సామాన్య ప్రజలు, భక్తులు.మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ%ొ% కొలిమిగుండ్లలో శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయ పునరుద్ధరణకు శ్రీకారం. చుట్టడం శుభపరిణామం కొలిమిగుండ్లలో శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయం పునరుద్ధరణకు ముందుకు వచ్చి సహకరించిన రామ్ కో సిమెంట్ యాజమాన్యం, ఛైర్మన్ పీ. ఆర్ వెంకటరామరాజాకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి,ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు ఆ లక్ష్మీ నరసింహాస్వామి ఆశీస్సులుంటాయని ఆకాంక్షించిన మంత్రి,త్వరలో బనగానపల్లె నియోజకవర్గంలో మరో రామ్ కో సిమెంట్ కంపెనీని తీసుకొచ్చేందుకు కృషి చేస్తాం. తద్వారా బనగానపల్లె నియోజకవర్గంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం వద్ద..ఎల్కే తండా గిరిజన రైతుల ఆందోళన.

**జాతీయ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయడంతో పొలంలోకి వచ్చి విచారణ చేసి సర్వే చేపట్టిన రెవెన్యూ అధికారులు.**

**గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ డిమాండ్.**





**ఆంధ్ర ప్రగతి గడివేముల జూలై 30:** గడివేముల మండలంలో సోలార్ ప్రాజెక్టుకు భూములు కోల్పోయిన బాధిత గిరిజన రైతులకు సోలార్ యాజమాన్యం నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.బుధవారం గడివేముల మండలం లో భూములు కోల్పోయిన రైతులతో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ పైపోగుల గ్రామంలో నిర్మిస్తున్న సోలార్ పవర్ ప్రాజెక్ట్ వద్ద ఆందోళన చేపట్టారు. నష్టపరిహారం చెల్లించాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు.జాతీయ ఎస్టి కమిషన్ కు రైతులు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ విచారణకు తాసిల్దార్ వెంకటరమణకు ఆదేశించారు. బుధవారం మండల తాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది భూములు వద్దకు వచ్చి సర్వే చేసి విచారణ చేపట్టారు. అనంతరం రైతులతో భూములు వివరాలను అడిగి తెలుసుకున్నారు. 8 మంది రైతులు తమ పొలాన్ని నాలుగు దిక్కుల హద్దులను బౌండరీలు తాసిల్దార్ కు చూపించారు.ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా గడివేముల మండలం ఎల్కే తండా గ్రామంలో 1972 లో గిరిజన రైతులకు మజర గ్రామమైన చనకపల్లె పొలిమేర సర్వే నంబర్ 795 797 802 సర్వేలో ప్రభుత్వం పట్టా మంజూరు చేశారు. వన్ బి అడంగల్ పట్టా పాస్ పుస్తకాలు అన్ని రైతుల పేరు మీదే ఉన్నాయి అప్పటి నుండి గిరిజనుల తాత ముత్తాతల కాలం నుండి భూములను వ్యవసాయం చేసుకుంటూ సాగు చేసుకుంటు ఆ భూమి మీదే ఆధారపడి బ్రతుకుతున్నారు.2023 సంవత్సరంలో గ్రీన్ కో ప్రాజెక్ట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి సంస్థకి అప్పటి తాసిల్దార్ గిరిజన రైతుల పొలాలను సోలార్ కంపెనీ వాళ్లకు అప్పగించడం జరిగింది. 2023 నుండి ఇప్పటిదాకా రైతులకు ఎలాంటి పరిహారం ఇవ్వకపోగా వారి పైన దౌర్జన్యాలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రైతుల అనుమతి లేకుండా వారి పేర్ల మీద ఉన్న 25 ఎకరాల భూమిని గ్రీన్ కో కంపెనీ వాళ్ళ పేరుమీద మార్చుకున్నారు. 8 మంది రైతులు 25 ఎకరాల భూములకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించ లేదన్నారు. గిరిజన రైతులకు న్యాయం జరగకపోతే సోలార్ ప్రాజెక్టు వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రైతులు బద్దు నాయక్, సామే నాయక్, జీవుల నాయక్, హిమీ బాయి, వెంకట రాముడు, స్వామి నాయక్ సీతమ్మ బాయి, బాబు నాయక్, తదితరులు ఉన్నారు.

# నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా ఇన్వెస్టిచర్ కార్యక్రమం






**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 30:**
నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థి నాయకత్వానికి ప్రాధాన్యం ఇచ్చే విధంగా ఇన్వెస్టిచర్ సెరిమనీ ను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టూ టౌన్ ఎస్ఐ సురేష్ పాఠశాల నిర్వహణను అభినందిస్తూ, విద్యార్థుల నైతిక విలువలు, శాంతి, క్రమశిక్షణ, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు.

ఈ సందర్భంగా చైర్మన్ ఆనంద్ గుప్తా, డైరెక్టర్ రోహిత్, మరియు ప్రిన్సిపాల్ మొమీన్ ఫరా యతుల్లా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో బాధ్యతా భావం, నాయకత్వ గుణాలు పెంపొందతాయన్నారు.

విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మార్చ్ పాస్ట్ చేశారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌస్ కెప్టెన్‌లు, వైస్ కెప్టెన్‌లు ఈ కార్యక్రమంలో తమ పదవులను స్వీకరించారు. వారు నిబద్ధతతో ప్రామాణిక శపథం చేయగా, ముఖ్య అతిథి, చైర్మన్ బ్యాడ్జులు,హౌస్ ఫ్లాగ్‌లు అందజేశారు.

ఈ కార్యక్రమం చూసే అందరికీ పండుగలా కనిపించింది. ఇలాంటి అర్థవంతమైన మరియు శ్రమతో కూడిన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులలో సమగ్ర అభివృద్ధికి పునాది వేస్తోంది.







## మంత్రి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుదాస్ ప్యానెల్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 30:**
నంద్యాల హెూలీ క్రాస్ కాథెడ్రల్ నూతన కమిటీ సభ్యులు ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ను వారి కార్యాలయం నందు ప్రభుదాస్ యూత్ ప్యానల్ మర్యాదపూర్వకంగా కలిసి , ప్యానెల్ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శి, ట్రెజరర్ మరియు సభ్యులు మంత్రి ఫరూక్, ఫయాజ్ లను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మైనార్టీ శాఖ నుండి చర్చి అభివృద్ధికి ఎల్లవేళలా తోడు ఉంటానని కమిటీ సభ్యులకు హామీని ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో స్టీఫెన్, శ్రీరాముల చంద్రశేఖర్, సుజాత, చంద్రమ్మ, జోషి, మాజీ కౌన్సిలర్ కృపాకర్, 15 వ వార్డు టిడిపి ఇంచార్జ్ ఎబినేజర్, బ్యాంకు తిమ్మయ్య, జార్జ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కను అందజేసిన టిడిపి రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 30:**
పేద ప్రజలు ఆపదలో ఉంటే 'నేనున్నాను' అని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. మంత్రి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో నందు 30 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కను పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన పగడాల చిన్న దిబ్బన్న కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కొట్టాల టిడిపి సీనియర్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి , రాజేష్ పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా సేవలు..

**మంచిని ప్రోత్సహించాలేకాని అడ్డుకోవడం సరికాదు. - మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 30:**
శిల్పా సేవాసమితి ద్వార దశాబ్దానికి పైగా రాజకీయాలకు అతీతంగా సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, మంచిని ప్రోత్సహించాల్సిందిపోయి అడ్డుకుంటున్నారని ఇది సరికాదని, దీనివల్ల ఎవరికి నష్టం వస్తుందో ప్రజలు గ్రహించాలని మాజీ ఎమ్మెల్యే శిల్పార విచంద్రకిషోర్రెడ్డి పేర్కొన్నారు. శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ఆధ్వర్యంలో 133 మంది మహిళలకు 21 లక్ష6వేల రూపాయల విలువగల చెక్కులను మాజీ ఎమ్మెల్యే శిల్పారవి చంద్రకిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. కార్యక్రమానికి బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ అధ్యక్షత వహించగా, బ్యాంక్ మేనేజర్ హరిలీల, సేవాసమితి మేనేజర్ లక్ష్మీనారాయణ, వైసిపి నాయకులు పి పి మధుసూదన్ రెడ్డి, శివ నాగిరెడ్డి, దామోదర్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ..దశాబ్దకాలంపైగా నంద్యాల ప్రజలకు ఎటువంటి లాభాపేక్షలేకుండా శిల్పా సేవాసమితి




ఆధ్వర్యంలో శిల్పాసహకార్, రైతుసహకార్, మహిళా సహకార్, ఉచిత మినరల్ వాటర్, వైఎస్సార్ కళ్యాణముండవం వంటి అనేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ సేవాకార్యక్రమాలను కొందరు పనిగట్టుకొని అడ్డుకుంటున్నారని అందువల్ల ఎవరికి నష్టం వస్తుందో ప్రజలు గ్రహించాలన్నారు. తాము చేస్తున్న సేవాకార్యక్రమాలకు అడ్డుకునేవారు అంతకంటే ధీటుగా పోటీపడి ప్రజలకు వారు సేవలను



అందించాలని హితవుపలికారు. తాము అధికారంలో ఉన్నా, లేకున్నా నంద్యాల ప్రజలను శిల్పాకుటుంబంగా భావిస్తూ సేవాకార్యక్రమాలను అందజేస్తున్నామని తెలిపారు. ప్రజల మంచిని కోరేవారు ఎవరైనా శిల్పా సేవాకార్యక్రమాలను అడ్డుకోరన్నారు. శిల్పా సేవాసమితి ఒక వ్యాపార సంస్థకాదని రాజకీయాలకు తావులేకుండా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. శిల్పా మహిళా సహకార్ ద్వార రుణాలను పొందిన మహిళలకు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు.

# నంద్యాల జిల్లాలో రైల్వే సమస్యలు పరిష్కరించండి.

**కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 30:**
నంద్యాల జిల్లాలో రైల్వే సమస్యలు పరిష్కరించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.



బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను ఆయన కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి నంద్యాల జిల్లా రైల్వే సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న రైల్వే సంబంధిత ప్రధాన సమస్యలు కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లానని, రైల్వే ప్రయాణికుల సౌకర్యం, మెరుగైన కనెక్టివిటీ, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలు రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్ళానని, కేంద్ర రైల్వే శాఖ మంత్రి మా అభ్యర్థనలను పరిగణించి, తగిన పరిష్కారాలను త్వరితగతిన తీసుకుంటామని హామీ ఇచ్చారని,రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి అందిస్తున్న మద్దతుకు రైల్వే శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

# ఏపీ హజ్ యాత్రికుల కోసం విజయవాడ లో ఎంబార్కేషన్ కేంద్రం ఏర్పాటు.


**కూటమి ప్రభుత్వం ప్రత్యేక వినతితో కేంద్రం నిర్ణయం.**

**విజయవాడ నుంచి వెళ్లే హజ్ యాత్రికులకు రూ. లక్ష రాష్ట్ర ప్రభుత్వ సహకారం.**

**హజ్- 2026 కు పకడ్బందీగా ప్రభుత్వం ఏర్పాట్లు.**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి.**

**ఆంధ్రప్రగతి అమరావతి జూలై 30:**
ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్ర -2026 వెళ్లే యాత్రికుల కోసం విజయవాడలో ఎంబార్కేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం అమరావతి లో మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, మైనారిటీ సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా కేంద్ర మైనారిటీ మంత్రిత్వ శాఖ మంత్రి కిరణ్ రిజిజు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు ల దృష్టికి ఏపీ హజ్



యాత్రికుల సౌకర్యార్థం విజయవాడలో ఎంబార్కేషన్ సెంటర్ ఏర్పాటు అవసరం,ఆవశ్యకతను తీసుకు వెళ్లడం జరిగిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ వినతిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నామని మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా హజ్ యాత్రికుల కోసం 17 ఎంబార్కేషన్ కేంద్రాలు ఉన్నాయని, అదనంగా విజయవాడలో కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏపీకి చెందిన హజ్ యాత్రికులు హైదరాబాద్, బెంగళూరు తదితర ఎంబార్కేషన్ కేంద్రాల నుండి హజ్ కు వెళ్లడం జరుగుతోందని, ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా అక్కడికి వెళ్లి, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, సమన్వయంతో ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని వెల్లడించారు. మన రాష్ట్ర యాత్రికులు విజయవాడను ఎన్నుకుంటే మన ప్రభుత్వం వసతులు, సేవల ఏర్పాట్లు మరింత చక్కగా చేయడానికి వీలవుతుందని తెలిపారు.

విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి వెళ్లే ప్రయాణికులకు విమాన చార్జీల అదనపు భారం రూ.68,000 దాకా పడుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని విజయవాడ కేంద్రం నుంచి వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం రూ. లక్ష మొత్తాన్ని రాయితీగా అందిస్తుందని తెలిపారు.

హజ్ -2026 కు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని, రాష్ట్రం నుంచి వెళ్లే యాత్రికులందరూ విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి వెళ్లేందుకు మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని, చక్కని వసతులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ. లక్ష రాయితీ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

# సి సి ఆర్ టి శిక్షణ పత్రము తీసుకున్న హిందీ ఉపాధ్యాయురాలు అశ్విని.

**ఆంధ్ర ప్రగతి కొలిమిగుండ్ల జులై 30:**
నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల ఎర్రగుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సహాయక హిందీ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న పొన్నపాటి అశ్విని ఓరియంటేషన్ కోర్స్ ఇన్ లైన్ విత్ 2020 ఆర్గనైజ్డ్ అట్ సిసిఆర్టి రీజినల్ సెంటర్ హైదరాబాద్ జులై 9 నుండి 29వ తారీకు 2025 నందు డైరెక్టర్ రాజీవ్ కుమార్ చేతుల మీదుగా శిక్షణ సర్టిఫికెట్లు అందుకున్నారు.



ఇందులో భాగంగా వై చంద్రశేఖర్, ఎం సౌందర్య, కౌశిక్ మంచి శిక్షణను ఇప్పించి కొత్త విషయాలు నేర్చుకునేలా కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఉన్న సర్వీసులో ఉన్నత ఉపాధ్యాయులు ఉపాధ్యాయ విద్యావేత్తలు, విద్యా నిర్వాహకులు మరియు విద్యార్థులకు వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలను రూపొందించడం సిసిఆర్టి యొక్క ప్రధాన లక్ష్యం అన్నారు. ఇది శారీరకంగా మరియు మానసికంగా వికలాంగులైన పిల్లలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలు భారతీయ కళా మరియు సంస్కృతిలో అంతర్లీనంగా ఉన్న తత్వశాస్త్రం సౌందర్యం మరియు అందం యొక్క అవగాహన మరియు ప్రశంసలను అందిస్తాయన్నారు. పాఠ్యాంశాల బోధనలో సాంస్కృతిక భాగాన్ని చేర్చడానికి పద్ధతులను రూపొందించడంపై దృష్టి పెడతాయి అన్నారు. సైన్స్ మరియు టెక్నాలజీ హౌసింగ్ వ్యవసాయం క్రీడలు అంటే అభివృద్ధి మరియు వృద్ధి యొక్క అన్ని అంశాలలో సంస్కృతి పాత్రను నొక్కి చెబుతాయన్నారు.

# తుంగభద్ర దిగువ కాలువ పై ఐరన్ ఫుట్ బ్రిడ్జి నిర్మాణం.

**పత్రికల్లో వచ్చిన వార్తలపై వెంటనే స్పందించి మరమ్మతులు చేయించిన జిల్లా కలెక్టర్.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు, జూలై 30:** కౌతాళం మండలం ఉరుకుంద – ఓబుళాపురం మార్గంలో ఉన్న తుంగభద్ర దిగువ కాలువపై ఉన్నటువంటి ఐరన్ ఫుట్ బ్రిడ్జి కూలిపోయిందని పత్రికల్లో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా వెంటనే స్పందించారు.బ్రిడ్జి సరిగా లేకపోవడం వల్ల పాదచారులు నడవడానికి ఇబ్బందిగా ఉందని, మూడు రోజుల క్రితం స్కూల్ నుంచి ఇంటికి వెళు న్న విద్యార్థుల్లో ఒకరు బ్రిడ్జికి పడిన రంధ్రం నుంచి నీటిలో పడిపోయారనే వార్తను చూసి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించి ఐరన్ ఫుడ్ బ్రిడ్జి అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం అధికారులు ఒక్క రోజులో బ్రిడ్జి కి ఐరన్ షీట్ వేయడంతో పాటు ఒరిగిన రెయిలింగ్ ను పునరుద్ధరించారు. ఐరన్ ఫుట్ బ్రిడ్జి కి మరమ్మతులు చేయించి అందుబాటులోకి తెచ్చినందుకు ఆ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# తంగడంచ భూములు పేదలకు పెంచాలి.



**ఆంధ్ర ప్రగతి జూపాడుబంగ్లా జులై 30:** తంగడంచ స్టేట్ ఫారం ,ఎన్ ఎస్ సి పారం భూములను పేదలకైన పంచాలి లేదా రైతులకు కౌలుకి ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శులు సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు.బుధవారం జూపాడుబంగ్లా మండలం తంగడంచ ఎన్ ఎస్ ఫారం స్టేట్ ఫారం భూములను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు సిపిఎం పార్టీ మండల కన్వీనర్ ఎం.కరణ, టి గోపాలకృష్ణ, శ్రీనివాసులు, ఆకుల రాము, టీ ఓబులేసు, లింగస్వామి సిపిఎం బృందం పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంగడంతో స్టేట్ ఫారం 500 ఎకరాలు ఎన్ఎస్ ఫారం 1100 ఎకరాల భూములు మొత్తం పదహారు వందల 1628 ఎకరాల సారవంతమైన కేసీ కెనాల్ ద్వారా రెండు పంటలు పండే సారవంతమైన భూములను పాలక ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో అంబుజా పరిశ్రమకు 211 ఎకరాలు జైన్ పరిశ్రమకు 623 ఎకరాలు మెగా సీడ్ పార్కు 600 ఇరవై మూడు ఎకరాలు దారా దత్తాం చేసి ప్రైవేట్ కంపెనీల యొక్క ప్రయోజనాల కోసం భూములను తాకట్టు పెట్టారని వారు ఆరోపించారు,భూములు తీసుకున్న ప్రైవేట్ కంపెనీలు స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించపోగా సారవంతమైనటువంటి భూములను బీడు భూములుగా మార్చి నేడు అడవిలో తలపిస్తుందని వారు ఆరోపించారు, కావున ప్రభుత్వం వెంటనే ఈ భూములను భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని లేదా రైతులకు కౌలుకు ఇచ్చి సాగు ఉత్పత్తి చేయడం ద్వారా అనేకమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయి అన్నారు.

# నిత్యావసర వస్తువుల కల్తీతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది.

**సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

**ఆంధ్ర ప్రగతి డోన్ జులై 30:** నిత్యావసర వస్తువులలో కల్తీ వస్తువులు కలిపి చలామణీ చేయడం నేరం. దీనినే కల్తీ చేయడం అంటారు. ఈ కల్తీ వలన కొన్నిసార్లు ప్రాణాలకు ప్రమాదం కలుగుతుంది. కల్తీ ఆహారం వల్ల దీర్ఘకాలంలో మధుమేహం, అధిక రక్తపోటు, జీర్ణకోశ సమస్యలు, క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులకు దారితీస్తుంది.కావున వ్యాపారస్తులు మానవతా దృక్పదంతో కల్తీ చెయ్యకుండ ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

ప్రస్తుతం మనం ఉపయోగించే నిత్యావసర వస్తువులన్నీ 'కల్తీ' మయం అవుతున్నాయి. పాలు, నీళ్లు, కారం, నెయ్యి, వంటనూనెలు, పొడులు, మసాలా దినుసులు... ఇలా మార్కెట్లో దొరికే పదార్థాలన్నీ చాలావరకు కల్తీ ఉత్పత్తులతో కూడి ఉన్నవే. ఇక పండ్లు, కూరగాయలు ఎక్కువ కాలం నిల్వ చేసేందుకు, రంగు వచ్చి ఆకర్షణీయంగా కనిపించేందుకు వివిధ రకాల రసాయనాలు వినియోగిస్తున్నారని నిపుణులు తెలియజేస్తున్నారని కావున ప్రజలందరు అప్రమంత్తంగా ఉండి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. అలాగే సీజనల్ ఫ్రూట్స్ తో ఆరోగ్యంకన్నా అనారోగ్యమే మిగులుతోంది. సహజసిద్ధంగా పండాల్సిన పండ్లను విషపూరిత పదార్థాలతో మగ్గపెడుతున్నారు. పండ్లు కృత్రిమంగా పక్వానికి రావడానికి కాల్సియం కార్బైడ్ లాంటి ప్రమాదకర రసాయనాలను వినియోగిస్తున్నారని కృత్రిమంగా పక్వానికి వచ్చిన పండ్లు తినడం వల్ల కళ్లు, చర్మం, జ్ఞాపకశక్తి , ఊపిరితిత్తుల మీద ప్రభావం , శ్వాసకోశ వ్యాధులు, జీర్ణకోశ వ్యాధులు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కావున మనం ఉపయోగించే నిత్యావసర వస్తువుల కల్తీ పై తగిన జాగ్రత్తలను తీసుకోవడం వలన మన ఆరోగ్యాలను కాపాడుకోవచ్చని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి సుచించారు.


# బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి నాకు డబ్బులు అందలేదు: ప్రకాశ్ రాజ్

**ఇక నుంచి తాను బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేయబోనని స్పష్టీకరణ**

బెట్టింగ్ యాప్‌ల ప్రచారం వ్యవహారంలో తనకు నిర్వాహకుల నుంచి ఎటువంటి డబ్బులు అందలేదని సినీ నటుడు ప్రకాశ్ రాజ్ తెలిపారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ఆయన ఈరోజు ఈడీ ఎదుట హాజరయ్యారు. ఈడీ అధికారులు ఆయనను దాదాపు ఐదు గంటల పాటు విచారించారు.

విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బెట్టింగ్ యాప్‌లతో డబ్బులు సంపాదించవచ్చని ఎవరూ భావించవద్దని సూచించారు. ఇక నుంచి అలాంటి వాటికి తాను ప్రచారం చేయనని స్పష్టం చేశారు. ఈడీ అధికారులు తాను చెప్పిన విషయాలను నమోదు చేసుకున్నారని చెప్పారు. తనను మరోసారి విచారణకు రావాలని ఇప్పుడైతే చెప్పలేదని అన్నారు.

# మంత్రులకు వేద ఆశీర్వచనములు ఇచ్చిన కొత్తూరు దేవస్థానము అర్చక అధికార సిబ్బంది..!





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె జులై 30:** రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఇరువురిని ప్రముఖ క్షేత్రమైన కొత్తూరు సుబ్బరాయుడు దేవస్థానము అర్చక మరియు అధికార సిబ్బంది బుధవారం వేదమంత్రములతో ఆశీర్వచనము నిర్వహించారు. కొలిమిగుంట్ల మండలంలోని సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో సుమారు ఏడు కోట్లతో నిర్మించిన లక్ష్మీనరసింహస్వామి ఆలయము కుంబాభిషేకమునకు హాజరైన వారికి మంత్రి బిసి.జనార్దన్ రెడ్డి స్వగృహం నందు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ పట్టెం గురు ప్రసాద్, నంద్యాల జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఎస్.మోహన్, అనంతపురం జిల్లా అధికారి సి.తిరుమలరెడ్డి, కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఈఓ. యంరామక్రిష్ణ, యాగంటి ఈఓ పాండురంగారెడ్డి, అర్చకులు సురేష్ శర్మ, కృష్ణయ్య స్వామి, అధికార సిబ్బంది నాయకులు మిలిటరీ సుబ్బారెడ్డి, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, కంకణధారణ చేసి వేద మంత్రములతో ఆశీర్వచనములు చేశారు.

# నంద్యాల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జూలై 30:** అయ్యలూరు మరియుపెద్దకొట్టల గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారు ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మొక్కజొన్న మరియు వరి నారుమళ్లలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించడం జరిగింది. ముఖ్యంగా మండలంలో మొక్కజొన్న సాగు అధికంగా ఉన్నదని , రైతులు మొక్కజొన్న పంటకు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని అందుకుగాను ఎకరాకు 660/- ప్రీమియం చెల్లించాలని తెలిపారు. అలాగే వరి పంటకు ఎకరాకు 800/-, మినుముకు ఎకరాకు 190/-, కంది పంటకు ఎకరాకు 400/- చెల్లించి బీమా చేసుకోవాలని తెలిపారు. వరి పంటకు ఆగస్టు 15 వరకు, మిగిలిన పంటలకు జూలై 31 వరకు సమయం ఉన్నదని తెలిపారు బీమా యొక్క పూర్తి సమాచారం కొరకు సంబంధిత రైతుసేవ సిబ్బందిని



సంప్రదించాలని తెలియచేశారు. అలాగే మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలను చేపట్టాలని, అలాగే ప్రస్తుతం వరి నారు మడులలో జంకు లోప నివారణకు 2 గ్రాముల జంకు సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారి చెయ్యాలని అలాగే 5 సెంట్ల నారుమడి కి 2 కేజీల నత్రజని ఒక కిలో పొటాష్ ఇచ్చే ఎరువులను వెయ్యాలని తెలిపారు.కాండం తొలుచు పురుగు నివారణకు ఒక సెంటు నారుమడి కి 160 గ్రాముల కార్బోఫురాన్ 3 %+% గుళికలు వేసుకోవాలని సూచించారు. అలాగే కౌలు రైతులందరూ తప్పకుండా పంట సాగుదారు హక్కు పత్రాలు కలిగి ఉండాలని ఇందుకుగాను సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించి ఈ



పత్రాలు పొందగలరని తెలియజేశారు.నానో యూరియా మరియు నానో డి.ఏ.పి ఎరువుల వాడుక వలన పర్యావరణ మరియు భూమి కాలుష్యం తగ్గించి నాణ్యమైన దిగుబడులు పొందగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీధర్, బాలలింగామయ్య, ఆత్మ బి టి. యం.ఉమామహేశ్వరి రైతు సేవా కేంద్రం సిబ్బంది సురేంద్ర నాయక్, మురళి మరియు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ సంకల్ప్ పాఠశాలలో ఘనంగా ప్లాస్టిక్ రహిత అవగాహనా కార్యక్రమం.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 30:** నంద్యాల పట్టణం లోని బాలాజీ కాంప్లెక్స్ నందు గల శ్రీ సంకల్ప్ పాఠశాలలో ప్లాస్టిక్ రహిత దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులు నాటికలు, నృత్యాలు, రాంప్ వాక్ లతో ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్న సందేశాన్ని ఇచ్చారు.ప్రత్యేకంగా నిర్వహించిన రాంప్ వాక్ అందరి దృష్టిని ఆకర్షించింది. విద్యార్థులు మళ్ళీ ఉపయోగించగల,పర్యావరణానికి హాని కలిగించని వస్తువులను వాడుతూ తమ సృజనాత్మకతతో దృశికరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా సంకల్ప్ పాఠశాల అధినేత సుధాకర్, అధినేత్రి రమ్యారెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ హాజరై ప్రసంగించారు. వారు ప్లాస్టిక్ వాడకానికి సంబంధించిన హానికారకతను వివరించారు. అలాగే పునర్వినియోగం మరియు పునరుపయోగించగల వస్తువుల వాడకంపై విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరియు ప్రేక్షకులు ప్లాస్టిక్ వాడకాన్ని, మరి దాని వల్ల వచ్చే దుష్పరిణామాల గురించి తెలుసుకున్నారు.

# హ్యూమన్ ట్రాఫికింగ్ వ్యతిరేకంగా కర్నూలు రైల్వే స్టేషన్‌లో అవగాహన కార్యక్రమం

**- బాధితులను రక్షించడంలో ప్రతి ఒక్కరూ పాత్ర పోషించాలి: సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ జుబైదా బేగం**

**కర్నూలు, జూలై 30 ఆంధ్ర ప్రగతి :** "హ్యూమన్ ట్రాఫికింగ్‌కి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. ఇది మానవ హక్కుల ఉల్లంఘన. ఈ దౌర్జన్యాన్ని అరికట్టేందుకు సమాజం ముందుకు రావాలి" అని కర్నూలు జిల్లా బాలల సంక్షేమ కమిటీ (CWC) ఛైర్‌పర్సన్ జుబైదా బేగం పిలుపునిచ్చారు. వరల్డ్ డే అగైనెస్ట్ ట్రాఫికింగ్ సందర్భంగా కర్నూలు సిటీ రైల్వే స్టేషన్‌లో "యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్" ప్రాజెక్టు కింద కోనేర్ (CONARE) సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి డబ్ల్యూ సి ఛైర్‌పర్సన్ జుబైదా బేగం మాట్లాడుతూ ట్రాఫికింగ్ అనేది ఒక సంఘటిత నేరంగా వర్ణించారు, "బాధితులను రక్షించేందుకు, సమాజం చేతులెత్తేయకూడదు. మానవ అక్రమ రవాణాను పూర్తిగా అంతమొందించేందుకు ఐక్యంగా పని చేయాలి" అన్నారు.కర్నూలు రైల్వేస్టేషన్ స్టేషన్ మాస్టర్ శేషపాణి, ఆర్పీఎఫ్ సీఐ రామ్ మోహన్, హెల్త్ ఇన్‌స్పెక్టర్



రామాంజనేయులు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ల వంటి బహిరంగ ప్రదేశాలలో ట్రాఫికింగ్ ఎక్కువగా జరుగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల సమాచారం 139, 1098 లేదా 100 నంబర్లకు తెలియజేయవచ్చని చెప్పారు.యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్టు జిల్లా కో ఆర్డినేటర్ మౌనిక మాట్లాడుతూ 2025 సంవత్సరానికి థీమ్ "మానవ అక్రమ రవాణా ఒక సంఘటిత నేరం %-% దౌర్జన్యాన్ని ముగించాలి." అని అన్నారు. కర్నూలు జిల్లా ట్రాఫికింగ్ నుండి పూర్తిగా



విముక్తి పొందే దిశగా ప్రతి ఒక్కరూ కలసికట్టుగా ముందడుగు వేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ మెంబర్ మధుసుధాకర్, స్టేషన్ మాస్టర్ శేషఫణి, ఆర్పీఎఫ్ సీఐ రామ్ మోహన్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ మున్నాజి రావు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ శేషన్న, సమీర్, జీఆర్పీ రైటర్ మాధవ్ స్వామి, చైల్డ్ హెల్ప్‌లైన్ -1098 ఇంచార్జ్ సుంకన్న, డీసీపీయూ సభ్యులు నాగేశ్వరరావు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్‌దే భవిష్యత్ !



**జూలై, 30 ఆంధ్ర ప్రగతి :** ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడింది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరిశోధనలు పెరగాలి. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉత్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకారమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తితో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరిశోధనలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యుత్‌పై జాతీయ విధానాలకు ప్రయత్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అందితేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. నిజానికి మనదేశంలో అనేక సహహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అనుబంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహనాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా పెరుగుతోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉంటుంది. నిజానికి రోడ్లు, మంచినీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకుమించిన అభివృద్ధి మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటిలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవకాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించుకోవడానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహింద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తున్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహనాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గారాల విడుదల తగ్గతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీకరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాల ను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారిశ్రామికవాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టుబడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలకనుంది. ఈ -వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యావరణం ను రక్షించే విధంగా మారనుంది. సోలార్ పరిశ్రమలను స్థాపించే వారికి రాయితీలను విస్తరిస్తామని కూడా ప్రభుత్వాలు ప్రకటించాయి. సంగారెడ్డి పరిశ్రమ వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే ఐదేండ్ల కాలంలో ఈయూనిట్ సామార్థ్యాన్ని వెయ్యి మెగావాట్ల పెంచనున్నారు. దీంతో రాష్ట్రంలో నీటి విద్యుత్‌కు తోడుగా సోలార్ విద్యుత్ రానుంది. ఇందు కోసం రూ. 12 వందల కోట్ల పెట్టుబడితో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు కానుంది. పైలట్ ప్రాజెక్ట్‌గా పరిశ్రమలో సోలార్ వాహనాలు, అదనంగా సోలార్ విద్యుత్‌ను తయారు చేయనున్నారు. దీని వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

## వైఎస్ జగన్ పర్యటనల మీద విషం చిమ్ముతున్నారు

**అర్థరాత్రి తలుపులు తట్టి నోటీసులు**

**జగన్ ఫోటో ఉన్న వారందరికీ తాఖీదులు**

**లిక్కర్ కేసులో సిట్ కట్టు కథలకు అడ్డే లేదు**

**బ్రిటిషర్లకు..మీకు తేడా లేదు...వారికి పట్టిన గతే మీకూ పడుతుంది**

**వైకాపా నేత మాజీమంత్రి పేర్నినాని ఘాటు విమర్శలు**



అమరావతి**జూలై, 30 ఆంధ్ర ప్రగతి :** అర్థరాత్రి వైసీపీ మహిళా నేతల ఇంటి తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. మీకు ఏం పోయేకాలం వచ్చిందని, అర్ధరాత్రి నిద్రలేపి నోటీసులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీసులు ఇచ్చారని, ఇంట్లో వైఎస్ జగన్ ఫోటో ఉంటే చాలు నోటీసులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బ్రిటీష్ వాళ్లకు, చంద్రబాబు నాయుడుకు తేడా ఉందా? అని.. మహాత్మా గాంధీని కూడా రోడ్డు మీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా? అని అడిగారు. ఆనాటి బ్రిటీష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది అని పేర్ని నాని అన్నారు. లిక్కర్ కేసులో సిట్ కట్టు కథలకు అడ్డే లేదు. మీరు ఎన్ని కట్టు-కథలు చెప్పినా జంకేది లేదు. వైఎస్ జగన్ పర్యటనల మీద విషం చిమ్ముతున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఎలా అయినా తిరగొచ్చు. ఆఖరికి చంద్రబాబు సతీమణి కూడా ఎన్ని కార్లయినా తీసుకుని వెళ్ళొచ్చు. పవన్ కళ్యాణ్ రైతుల ఆత్మహత్యల పేరిట పెద్ద మీటింగులు పెట్టారు. మేము అనుమతులు ఇవ్వకపోతే మీరు పర్యటనలు చేసేవారా?. ఊరేగింపులు ఎందుకు చేస్తున్నారు అని జగన్ అడిగారా?. లోకేష్ మూడు కార్లలోనే వెళ్లారా. చంద్రబాబు లెక్కపెట్టి వాహనాలు పెట్టుకున్నారు. మీరు ఇప్పుడు భయంలో ఉన్నారు. ప్రజల్లో మీపై వ్యతిరేకత పెరిగింది. జగన్ రాగానే ధైర్యం వస్తుంది.. ఆయన కోసం చుస్తున్నారు. జైలు దగ్గర 10 కంటే ఎక్కువ వస్తే కేసు పెడతాం అని నోటీసు ఇచ్చారు. అర్ధరాత్రి వైసీపీ మహిళా నేతలకు పోలీసులు తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతారు. మీకు ఏం పోయే కాలం వచ్చింది.. నిద్రలేపి నోటీ-సులు ఇస్తారా?. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీ-సులు ఇచ్చారు. ఇంట్లో జగన్ ఫోటో ఉంటే చాలు నోటీ-సులు ఇస్తున్నారు. బ్రిటీ-ష్ వాళ్లకు, చంద్రబాబుకు తేడా ఉందా. మహాత్మా గాంధీని కూడా రోడ్డుమీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా. ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది' అని పేర్ని నాని అన్నారు. వైఎస్ జగన్ మీద జనాలకు ఉన్న ప్రేమను అణగదొక్కటం మీ వల్ల కాదు. తురకా కిషోర్ వడ్డెర కులానికి చెందిన యువనేత. ఇప్పుడిప్పుడే రాజకీయం ఎదుగుతూ మున్సిపల్ చైర్మన్ అయ్యారు. విజయవాడ నుంచి ఇద్దరు ఆకు రౌడీలు మాచర్ల వెళ్లి తొడగొడితే కొన్ని పరిణామాలు జరుగుతాయి. ఎన్నాళ్లు ఆయనను జైల్లో పెట్టగలరు. మీ ప్రభుత్వం కూలేదాకా పెట్టగలరు. ఇప్పటికి ఏడాది అయ్యింది.. ఇంకొక నాలుగేళ్లు పెట్టు-కోండి. ఐదేళ్లు ఒక్క మనిషిని జైల్లో మగ్గపెడితే ఆ తర్వాత విచారణ జరగదా. పాపం పండితే అన్నీ జరుగుతాయి. మీరు ఎన్ని వేధింపులు చేసినా ఎన్నికల్లో మీ

కూటమి ప్రభుత్వం కుప్పకూలటం ఖాయం. కిషోర్ కుటు-ంబంతో పాటు- ప్రతీ వైసీపీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది. చేసిన పాపం వాళ్ళు మూట కట్టుకుంటారు. మళ్ళీ చెవిరెడ్డి, బాలాజీ గోవిందప్పను తీసుకువచ్చారు. జగన్ రెడ్డికి షేర్ ఉంది.. తీసుకువచ్చాం అంటారు. జగన్ వ్యాపారాలు చేసుకోకూడదా?. ఇప్పుడు మళ్ళీ వరుణ్ అంటున్నారు. ఒంగోలు టోల్ గేట్ దగ్గర పట్టు-కున్న డబ్బులు కూడా జగన్ గారివే అనేలా ఉన్నారు. వంద రోజులు అయ్యింది.. వీళ్లు వయసై పోయినవాళ్ళు. బెయిల్ వస్తుందని కొత్త కథ అల్లుతున్నారు. కాసేపు ఒకరకంగా.. ఇంకా కాసేపటికి మరోలా మాట్లాడుతున్నారు. అందరికీ బెయిల్ వాదనలు జరుగుతున్నాయని కేసును లైన్లోకి తెస్తున్నారు. లక్ష కోట్ల నుంచి మూడు వేల కోట్లు- అన్నారు. చివరికి లక్ష కోట్ల నుంచి 11 కోట్లకు తెచ్చారు. డబ్బాలు 12 అంటే.. కోట్లు- 11 అంట.. మిగతా కోటి ఎవరు నొక్కేసినట్లు-. అసలు ఫైనల్ ఛార్జ్ షీట్ వేస్తారో లేదో కూడా తెలియదు. అసలు ఆ డబ్బులు ఎవరివి. అంత లిక్కర్ కింగ్ ఇన్నాళ్లు 11 కోట్లు- వాళ్ళ దగ్గర పెడతారా' అని మాజీ మంత్రి ప్రశ్నించారు. వైఎస్ జగన్ మీలా నేరం చేసి ఉంటే వీళ్లను ఇండియాలో ఉంచుతారా. మీరు శ్రీనివాస్ ను అమెరికా పంపినట్లు- పంపరా.. రెండు వేల కోట్ల రూపాయల లెక్కలు చూపని డబ్బు చంద్రబాబు పీఏ దగ్గర దొరికిందని ఇన్కంటాక్స్ అధికారులు నోటీ-సులు ఇచ్చారు. మళ్ళీ చంద్రబాబు పీఏ విదేశాలకు వెళ్లిపోయారు. చంద్రబాబు సీఎం కాగానే వచ్చి ఉద్యోగం చేరాడు. మీకు మూటలు మోసాడు కాబట్టి వెంటనే ఉద్యోగం ఇచ్చారు. మేము లిక్కర్ పాపం చేసి ఉంటే వీళ్ళందరూ ఎప్పుడో దేశం దాటి ఉండేవారు. మేము కూడా పంపేవాళ్ళం కదా. మేం ఏదైనా ఫేస్ చేస్తామని ఉన్నాం. జగన్ కు బాధ్యత లేదు కాబట్టి బెంగుళూరు వెళ్ళి వస్తున్నారు. మీకు అన్నీ బాధ్యతలు ఉన్నాయి, మీరు ఎందుకు హైదరాబాద్ వెళ్తున్నారు. జగన్ రెడీగానే తాడేపల్లిలో ఉంటాను అని చెప్పారు కదా?' అనిపేర్ని నాని పేర్కొన్నారు.

## జైలు నుంచి వచ్చాడో లేదో మరో కేసులో తురకా కిశోర్ అరెస్ట్

**జూలై, 30 ఆంధ్ర ప్రగతి :** ఛైర్మన్ తురకా కిశోర్‌ను రెంటచింతల పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరు జిల్లా జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన వెంటనే, టీడీపీ కార్యకర్తపై దాడి కేసులో ఆయనను రెంటచింతల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్ట్ సందర్భంగా గుంటూరు జిల్లా జైలు వద్ద హైడ్రామా చోటుచేసుకుంది. తురకా కిశోర్ కుటుంబ సభ్యులు పోలీసు వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేసినప్పటికీ, పోలీసులు వారిని పక్కకు తప్పించి కిశోర్‌ను రెంటచింతల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తురకా కిశోర్, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరుడిగా వైసీపీ హయాంలో మాచర్లలో అనేక అరాచకాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో టీడీపీ నేతలు బొండా ఉమ, బుద్దా వెంకన్నల కారుపై సెంట్రింగ్ రాడ్‌తో



హత్యాయత్నం చేసిన ఘటనతో కిశోర్ పేరు వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు అప్పట్లో వైరల్ అయ్యాయి. ఆ తర్వాత కిశోర్ కు మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పదవి దక్కడం గమనార్హం. ఈ పదవిలో ఉంటూ ఆయన మాచర్ల మున్సిపాలిటీలో అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తురకా కిశోర్‌పై మొత్తం 12 కేసులు నమోదయ్యాయి, వీటిలో 11 హత్యాయత్నం కేసులు, ఒక పీడీ యాక్ట్ కేసు ఉన్నాయి. పీడీ యాక్ట్ కేసును కోర్టు కొట్టివేయగా, మిగిలిన కేసుల్లో బెయిల్ మంజూరైంది. అయితే, మరికొన్ని కేసులు నమోదు కాకుండా ఆదేశాలివ్వాలని కిశోర్ సుప్రీంకోర్టును కోరగా, ఆ పిటిషన్‌ను కోర్టు నిన్న తిరస్కరించింది. ప్రస్తుతం, రెంటచింతలలో టీడీపీ కార్యకర్తపై దాడి కేసులో అరెస్టైన తురకా కిశోర్‌పై మరిన్ని చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటన మాచర్ల రాజకీయాల్లో మరోసారి కలకలం రేపింది.

## దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యం

### ఎస్సీ కమిషన్ ఛైర్మన్ ఛైర్మన్ కెఎస్ జవహర్



అమరావతి,**జూలై, 30 ఆంధ్ర ప్రగతి :** దళితుల హక్కులను కాపాడటమే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో గల ఎస్సీ కమిషన్ ఆఫీస్ లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ ఛైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం, కుల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తామన్నారు. ఈ ఏడాది మొత్తం 135 ఎట్రాసిటీ- కేసులు వచ్చాయని, అదేవిధంగా 3 నెలల్లో 78 కేసులు వచ్చాయన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 13 ఎట్రాసిటీ- కేసులు వస్తే అందులో 3 కేసులు మాత్రమే నమోదు చేశారన్నారు. దీన్ని భట్టి చూస్తే అట్రాసిటీ- కేసులు వచ్చినా అధికారులు వాటిని నమోదు చేయడం లేదని అని అన్నారు. కొద్దిమంది అధికారులు కేసుల నమోదు చేయడంలో నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదు దారుడు పోలీస్ స్టేషన్ కు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులు మారాలని, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి బాధలో ఉన్నవాడు తమ దగ్గరకు వస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సవివరమైన రిపోర్టు పంపించాల్సి ఉందన్నారు. కమిషన్ ఛైర్మన్‌గా విశేషాధికారాలు ఉంటాయని, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిష్కారంలో రాజీపడేది లేదన్నారు. భూములకు సంబంధించి రీసర్వేలో పోలీసులకు ఏమైనా ఫిర్యాదులు వస్తే తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్స్ లో సీట్ల కోసం చాలా డిమాండ్ ఉందని 300 సీట్లకు గాను 3,000 మంది విద్యార్థులు అ÷-లపై చేసే పరిస్థితులు ఉన్నాయని, అధికారులు దీన్ని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సుబ్రహ్మణ్యం హత్య విషయంలో ఎమ్మెల్సీ అనంత బాబు కేసు పై చర్యలు తీసుకోవాలని కోరారు. మృతి చెందిన డాక్టర్ సుధాకర్ విషయంలో కూడా అవసరమైన న్యాయం చేస్తామన్నారు. వేధింపులతో పోలీసు స్టేషన్ కు వచ్చే బాధితులకు ఊరట నిచ్చేలా పోలీసులు వ్యవహరించి అట్రాసిటీ- పై ఎఫ్ఐఆర్ నమోదు

చేసి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. బాధితులు పోలీసు స్టేషన్ కు వస్తే కేసులు పెట్టడం లేదని, అధికారులు నిర్లిప్తింగా వ్యవహరిస్తున్నారన్నారు. కర్నూలు, నంద్యాలలో ఎక్కువగా అట్రాసిటీ- కేసులు వస్తున్నాయన్నారు.

## తమిళనాడు బిజెపి ఉపాధ్యక్షురాలిగా ఖుష్బూ



చెన్నై,**జూలై, 30 ఆంధ్ర ప్రగతి ::** ప్రముఖ సినీ నటి, భాజపా నాయకురాలు ఖుష్బూ సుందర్‌కు భాజపాలో ముఖ్యమైన పదవి దక్కింది. త్వరలో తమిళనాడు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పార్టీపరంగా ఆమెకు కీలక పదవిని కట్టబెట్టారు. తమిళనాడు భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఆమె నియమితులయ్యారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదంతో కొత్త రాష్ట్ర వర్గాన్ని నియమించినట్లు- ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్ ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 14మంది నియమితులు కాగా.. ఈ జాబితాలో ఖుష్బూ సుందర్‌కు చోటు దక్కింది. అలాగే, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా ఐదుగురు, రాష్ట్ర కార్యదర్శులుగా 14 మందితో కూడిన జాబితాను నయనార్ నాగేంద్రన్ తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసుకున్నారు. ఖుష్బూ ప్రస్తుతం జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా, భాజపా జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ- సభ్యురాలిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. వీటికి తోడు ఈ పదవి అదనంగా నిర్వహించనున్నారు.

# అగ్రస్థానంలో అభిషేక్ శర్మ

## ఐసీసీ టీ20, టెస్టు ర్యాంకింగ్స్ విడుదల



ద
అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో టీమ్ ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ అగ్రస్థానంలో నిలిచాడు. ఆసీస్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ (814)ని వెనక్కినెట్టి ఒక స్థానం మెరుగుపర్చుకుని అభిషేక్ (829) టాప్‌లోకి దూసుకొచ్చాడు. గత ఏడాది టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న ట్రావిస్ హెడ్, ఇటీవల విండీస్‌తో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌కు దూరమయ్యాడు. దీంతో అతను ఒక స్థానం దిగజారి రెండో స్థానానికి పడిపోయాడు.కాగా, ఐసీసీ బుధవారం టెస్టు, టీ-20 2025 ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో టీమ్ ఇండియా ప్లేయర్లు అదరగొట్టారు. టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ రవీంద్ర జడేజా టెస్ట్ ఫార్మాట్‌లో ప్రపంచ నంబర్ వన్ ఆల్ రౌండర్‌గా నిలిచాడు. బంగ్లాదేశ్‌కు చెందిన మెహిదీ హసన్ మిరాజ్ 305 పాయింట్లతో రెండో ప్లేస్‌లో ఉన్నాడు. అతడి కంటే 117 ఎక్కువ రేటింగ్ పాయింట్లు సాధించి 422 పాయింట్లతో జడ్డూ ఫస్ట్‌లో నిలిచాడు. మూడో స్థానంలో బెన్ స్టోక్స్, నాలుగో ప్లేస్ ముల్డార్, ఐదో స్థానంలో ప్యాట్ కమిన్స్ ఉన్నారు. మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్ట్‌లో తన కెరీర్‌లో తొలి అంతర్జాతీయ శతకాన్ని నమోదు చేసిన వాషింగ్టన్ సుందర్, ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 8 స్థానాలు ఎగబాకి 14వ స్థానంలో ఉన్నాడు. ఈ అద్భుత ప్రదర్శనతో సుందర్ అందరి దృష్టిని ఆకర్షించాడు.ఇక, టెస్టు ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ టాప్ ప్లేస్‌ను నిలబెట్టుకున్నాడు. టీమ్ ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ మెరుగుపర్చుకుని ఏడో స్థానంలో నిలిచాడు. యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు దిగజారి ఎనిమిదో ర్యాంక్‌లో ఉన్నాడు. గిల్ తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ డకెట్ ఐదు స్థానాలు ఎగబాకి పదో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. కివీస్ బ్యాటర్ కేన్ విలియమ్సన్, ఇంగ్లాండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్, ఆసీస్ స్టార్ స్టీవ్ స్మిత్, దక్షిణాఫ్రికా కెప్టెన్ బవుజా టాప్-5లో ఉన్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో టీమ్ ఇండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్‌లో కొనసాగుతున్నాడు. భారత పేస్ సంచలనం బుమ్రా 898 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. రబాడ, కమిన్స్, హాజిల్ వుడ్, అలీ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. రవీంద్ర జడేజా ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని 14వ ప్లేస్‌లో నిలిచాడు.టీమ్ ఇండియా ఎడమచేతి వాటం బ్యాటర్ అభిషేక్ శర్మ 829 రేటింగ్ పాయింట్లతో ఒక స్థానం ఎగబాకి టాప్‌లో ఉన్నాడు. ఆసీస్ బ్యాటర్ హెడ్ 814 పాయింట్లతో ఒక స్థానం దిగబాకి రెండో స్థానంలో నిలిచాడు. తిలక్ వర్మ (3), సూర్యకుమార్ యాదవ్ (6) టాప్-10 లో చోటు దక్కించుతున్నారు. యశస్వీ జైస్వాల్ 2 స్థానాలు దిగబాకి పదకొండో ప్లేస్‌లో ఉన్నాడు. బౌలింగ్ విభాగంలో కివీస్‌కు చెందిన జాకబ్ డఫ్ఫీ టాప్‌లో ఉన్నాడు. వరుణ్ చక్రవర్తి (3), రవి బిష్ణోయ్ (7) స్థానంలో నిలిచారు. టాప్-10లో వీరిద్దరూ టీమ్ ఇండియా బౌలర్లు మాత్రమే చోటు దక్కించుకున్నారు.






## భారత్‌కు కఠిన డ్రా

న్యూఢిల్లీ: వచ్చే ఏడాది ఆస్ట్రేలియాలో జరిగే మహిళల ఫుట్‌బాల్ ఆసియాక్‌పలో భారత జట్టుకు కఠిన డ్రా ఎదురైంది. 12 జట్లు పాల్గొనే ఈ టోర్నీలో భారత్ గ్రూప్ 'సి'లో తలపడనుంది. అయితే ఇందులో తమకంటే మెరుగైన ర్యాంకింగ్స్‌లో ఉన్న జపాన్, చైనీస్ తైపీ, వియత్నాం జట్లు కూడా చోటు దక్కించుకున్నాయి. మార్చి ఒకటి నుంచి 21 వరకు ఈ ఆసియాకప్ జరుగుతుంది. ఇందులో సెమీసకు చేరిన నాలుగు జట్లు నేరుగా 2027 ఫిఫా మహిళల వరల్డ్‌కపనకు అర్హత సాధిస్తాయి.

# నేడు భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య కీలక టెస్టు

## భారత జట్టు నెగ్గితే సిరీస్ 2-2తో డ్రా శార్దూల్ ఠాకూర్‌కు మొండిచేయి!?

కుల్దీప్ యాదవ్ తుది జట్టులో చేరే వకాశం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ భారత్ ఓడిపోకూడదంటే నిర్ణయాత్మక చివరి టెస్టులో నెగ్గాల్సి ఉంటుంది. ఓవల్ టెస్టులో భారత జట్టు నెగ్గితే సిరీస్ 2-2తో డ్రా అవుతుంది. లేకపోతే సచిన్ టెండూల్కర్ - అండర్సన్ ట్రోఫీని భారత్ కోల్పోక తప్పదు. భారత క్రికెట్ జట్టు 5వ టెస్ట్ మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. టెస్ట్ సిరీస్‌లో చివరి టెస్ట్ లండన్‌లోని ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతుంది. చివరి టెస్టులో భారత జట్టులో ప్లేయింగ్ 11లో చాలా మార్పులు ఉండవచ్చు. జస్ప్రీత్ బుమ్రా స్థానంలో మరో బౌలర్ ఆడతాడని మాజీ క్రికెటర్ వసీం జాఫర్ భావిస్తున్నాడు. ఇంగ్లాండ్ తో జరగనున్న 5వ టెస్టుకు వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11 టీమ్‌ను ప్రకటించాడు. మాజీ క్రికెటర్ వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11లో అన్షుల్ కంబోజ్‌కు ఛాన్స్ ఇవ్వలేదు. నాల్గవ టెస్ట్‌లో ఆ పేసర్‌కు అరంగేట్రం చేసే అవకాశం వచ్చింది. చివరి జట్టులో అర్ష్‌దీప్ సింగ్‌ను చేర్చాడు. అర్ష్‌దీప్ కనుక తుది జట్టులో అవకాశం దక్కించుకుంటే



అతడి టెస్ట్ అరంగేట్రం అవుతుంది. ఇదే సిరీస్ లో ఇదివరకే సాయి సుదర్శన్, ఆకాష్ దీప్, అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం చేశారు. సాయి సుదర్శన్‌కు జాఫర్ తన లిస్టులో నమ్మకంతో అవకాశం ఇచ్చాడు. అతను నాల్గవ టెస్ట్ రెండవ ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవకుండానే మొదటి ఓవర్‌లో డకౌట్ అయ్యాడు. సిరీస్ లో అరంగేట్రం మ్యాచ్ లోనూ తొలి ఇన్నింగ్స్ డకౌట్ తో మొదలుపెట్టాడు సాయి సుదర్శన్. వసీం జాఫర్ తన ప్లేయింగ్ 11లో ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్‌కు అవకాశం ఇవ్వలేదు. అవకాశం వచ్చినా శార్దూల్ ఠాకూర్ ప్రదర్శన కూడా అంత బాగోలేదు. అతను ఈ సిరీస్‌లో ఆడిన 2 టెస్ట్‌లలో కేవలం 2 వికెట్లు మాత్రమే తీశాడు. మొదటి టెస్ట్ రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్లు పడగొట్టాడు. బ్యాటింగ్ లో అతను 3 ఇన్నింగ్స్‌లలో కేవలం 46 పరుగులు మాత్రమే చేశాడు.ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో భారత జట్టు ఇప్పటివరకూ 15 టెస్ట్‌లు ఆడింది. వీటిలో ఇండియా కేవలం 2 మ్యాచ్‌లలో మాత్రమే గెలవగా, ఇంగ్లాండ్ 5 మ్యాచ్‌లలో ఓడించింది. 1 మ్యాచ్‌లో భారత్ ఈ వేదికలో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. అయితే భారత్ ఇక్కడ ఏకంగా 9 మ్యాచ్‌లను డ్రా చేసుకుంది. ఇంగ్లాండ్ గడ్డ మీద భారత్ విజయాలు అంత తేలిక కాదని ఏ వేదిక గణాంకాలు చూసినా అదే చెబుతున్నాయి.


వసీం జాఫర్ ఎంచుకున్న టీమ్ ఇండియా ప్లేయింగ్ 11

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్.

# వైదొలిగిన భారత్..

## ప్రపంచ ఛాంపియన్స్ లెజెండ్స్ ఫైనల్‌కు పాకిస్థాన్

(%ఔజూ% 2025) టోర్నీ నుంచి భారత జట్టు వైదొలిగింది. పాకిస్థాన్‌లో సెమీ-ఫైనల్ ఆడేందుకు భారత జట్టు నిరాకరించింది. దీంతో టోర్నీ నుంచి భారత జట్టు వైదొలగగా, పాకిస్థాన్ ఫైనల్‌కు చేరుకుంది. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఈ నెల 31వ తేదీన భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య సెమీ-ఫైనల్ మ్యాచ్ జరగాల్సి ఉంది. అయితే ఇటీవల ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఆ మ్యాచ్ ఆడేందుకు భారత్ నిరాకరించింది ఈ నిర్ణయంతో ఈ టోర్నీ నుంచి భారత్ అధికారికంగా నిష్క్రమించినట్లైంది. దీంతో పాకిస్థాన్ జట్టు నేరుగా ఫైనల్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. లీగ్ దశలో కూడా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దయింది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ ఇచ్చారు. సెమీస్‌లో భారత్ ఆడకూడదని నిర్ణయించుకుంది కాబట్టి పాకిస్థాన్‌కు మార్గం సుగమం అయింది. యువరాజ్ సింగ్ నాయకత్వంలోని భారత జట్టు తన చివరి లీగ్ మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను ఓడించి పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచి సెమీస్‌కు అర్హత




సాధించింది. దీంతో తొలి స్థానంలో ఉన్న పాకిస్థాన్‌తో సెమీ-ఫైనల్ మ్యాచ్ ఆడాల్సి వచ్చింది.
మరో సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు తలపడబోతున్నాయి. ఆ మ్యాచ్‌లో గెలిచే జట్టు ఆగస్ట్ రెండో తేదీన ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడబోతోంది. కాగా, పాకిస్థాన్‌తో భారత జట్టు సెమీస్ మ్యాచ్ ఆడుతుందని మొదట్లో వార్తలు వచ్చాయి. అయితే భారత్-పాక్ మ్యాచ్ స్పాన్సర్‌షిప్ నుంచి వైదొలుగుతున్నట్లు ఈజ్ మై ట్రిప్ వ్యవస్థాపకుడు నిషాంత్ పిట్టి సోషల్ మీడియా ద్వారా ప్రకటించాడు. క్రికెట్, టెర్రరిజం కలిసి ప్రయాణించలేవని కామెంట్ చేశారు. తాజాగా పాక్‌తో ఆడకూడదని భారత ఆటగాళ్లు నిర్ణయించుకున్నారు.



## కేకేఆర్ కోచ్‌కు ఉద్వాసన

న్యూఢిల్లీ: చీఫ్ కోచ్ చంద్రకాంత్ పండిట్‌కు ఐపీఎల్ టీమ్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఉద్వాసన పలికింది. ఈ ఏడాది ఐపీఎల్‌లో పేలవ ప్రదర్శన నేపథ్యంలో సహాయ సిబ్బందిని ప్రక్షాళన చేయాలని కోల్‌కతా యాజమాన్యం నిర్ణయించింది. 2024లో పండిట్ హయాంలో కేకేఆర్ దశాబ్దం తర్వాత ఐపీఎల్ టైటిల్ గెలిచింది. కానీ, ఆ తర్వాతి సీజన్‌లో ఘోర ప్రదర్శనతో కేవలం ఐదు విజయాలతో ఎనిమిదో స్థానంలో నిలిచింది. మెకల్లమ్ స్థానంలో 2022లో కేకేఆర్ కోచ్‌గా చంద్రకాంత్ బాధ్యతలు చేపట్టాడు. పండిట్ కఠిన వ్యవహారశైలి కారణంగా కొందరు విదేశీ ప్లేయర్లు అసహనం వ్యక్తం చేశారు.

# అందమైన చీర కట్టులో 50 ఏళ్ల సోనాలి



ఇండస్ట్రీకి ఎంతో మంది హీరోయిన్స్ వస్తుంటారు.. పోతుంటారు. కానీ కొద్ది మంది హీరోయిన్స్ మాత్రమే ఎప్పటికీ గుర్తుండి పోతారు. కొందరు హీరోయిన్స్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు మూడు దశాబ్దాలు అవుతున్నా ఇప్పటికీ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉంటారు. వారిలో సోనాలి బింద్రే ఒకరు అనడంలో సందేహం లేదు. ఈమె మధ్యలో సినిమాలను మానేసినా కూడా జనాలు ఈమెను మర్చి పోలేదు. ఈమె గురించిన వార్తలు ఎప్పుడూ వస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా సోనాలి క్యాన్సర్‌తో పోరాటం చేసి గెలిచి నిలిచింది. దాంతో ఆమెను ఎంతో మంది ఆదర్శంగా తీసుకుని ఆరాధిస్తూ ఉంటారు, వయసు మీద పడ్డా కూడా క్యాన్సర్‌తో పోరాటం చేసి, తిరిగి సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన అరుదైన స్టార్ అంటూ ఈమె గురించి ఆమె సన్నిహితులు, అభిమానులు చెబుతూ ఉంటారు. సోనాలి బింద్రే అందమైన ఫోటో షూట్ అందమైన సోనాలి బింద్రే ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ వస్తోంది. సాధారణంగా హీరోయిన్స్ సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేయడం కామన్‌గా చూస్తూ ఉంటాం. యంగ్ హీరోయిన్స్ స్కిన్ షో చేస్తే, నడుము అందం చూపిస్తే ఖచ్చితంగా వైరల్ అవుతాయి. యంగ్ హీరోయిన్స్ చీర కట్టి నడుము అందం చూపించి, నాభి అందాలను చూపిస్తే నెటిజన్స్ ఆ ఫోటోలను తెగ వైరల్ చేయడం మనం చూస్తూ ఉంటాం. సీనియర్ హీరోయిన్స్ అలా స్కిన్ షో చేస్తే ఎబెట్టుగా ఉంటుంది. అలా చూపించినా కూడా చూసేందుకు ఆసక్తి చూపించరు. వారి వయసు తగ్గట్లుగా, వారి అందాన్ని చూపించినప్పుడు మాత్రమే ఆ ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. 50 ఏళ్ల వయసులోనూ అదే అందం సోనాలి బింద్రే ఆ విషయంలో చాలా జాగ్రత్తగా ఉన్నట్టు అనిపిస్తూ ఉంటారు. 50 ఏళ్ల సోనాలి బింద్రే రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తారు, ఎప్పటికప్పుడు ఆ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి. శృతి మించకుండా అందమైన ఫోటోలను, అందంగా కనిపిస్తూ సోనాలి షేర్ చేయడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా మరోసారి సోనాలి బింద్రే తన చీర కట్టు ఫోటోలతో సర్ ప్రైజ్ చేసింది. పింక్ చీర కట్టులో సోనాలి అందమైన ఫోటోలను షేర్ చేశారు. 50 ఏళ్ల వయసులోనూ సోనాలి చాలా అందంగా ఉన్నారు అంటూ అభిమానులతో పాటు అంతా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ సీనియర్ హీరోలకు జోడీగా హీరోయిన్‌గా నటించేంత అందం సోనాలి సొంతం అనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు

# ఉస్తాద్, ఓజిలను పూర్తి చేసే పనిలో పవన్



టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు- బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన సినిమాలు ఒక్కోటిగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విడుదలైన హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఉస్తాద్‌భగత్ సింగ్, ఓజీ సినిమాలను కూడా పూర్తి చేయడంపైనే తన ఫోకస్ అంతా పెట్టాడు. అయితే కెరీర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడని తెలిసిందే. నిర్మాత ఏఎం రత్నం విజ్ఞప్తి మేరకు పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు కోసం ప్రమోషనల్ ఈవెంట్స్‌కు ఎక్కువ సమయం కేటాయించాడు. కాగా సుజిత్ డైరెక్షన్‌లో నటస్తున్న ఓజీ కోసం కూడా ఇదే రూట్‌ను ఎంచుకోబోతున్నాడట. ఓజీపై బజ్‌ను మరింత పెంచేలా ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని ప్లాన్ చేస్తున్నట్టు- ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. మరి ఇదే నిజమైతే సినిమా గురించి ఎలాంటి విషయాలు ప్రేక్షకులు, అభిమానులతో షేర్ చేసుకుంటాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ ఈ ఏడాది సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త చిత్రం.. స్పెషల్ పోస్టర్ విడుదల




కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టితో టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక కొత్త చిత్రాన్ని అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాకు అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ విషయాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సోషల్ మీడియాలో తెలుపుతూ.. "అన్ని తిరుగుబాటులకు యుద్ధరంగమే ఆధారం కాదు. కొన్ని విధిచేత ఎంపిక చేయబడతాయి, ఇది ఒక తిరుగుబాటుదారుని కథ" అంటూ ఒక స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తుండగా, ఫార్చ్యూన్ 4 సినిమాస్ శ్రీకర స్టూడియోస్ ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్టుకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. కాగా, రిషబ్ శెట్టి 'కాంతార' మూవీతో పాన్ ఇండియా స్థాయిలో క్రేజ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆయన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తో కలిసి పనిచేయడం, అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహించడం ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి.

# విజయ్ దేవరకొండ.. కింగ్‌డమ్ నేడు విడుదల




విజయ్ దేవరకొండకు చాలా రోజుల తర్వాత మంచి ఛాన్స్ దొరికింది. పైగా ఈ సారి తన వెనక మంచి బ్యాక్ గ్రౌండ్ సపోర్ట్ దొరికింది. విజయ్ కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో తీసిన మూవీ కింగ్ డమ్. జులై 31న రిలీజ్ కాబోతోంది. ఎలాంటి పోటీ- ఉండొద్దని రెండు సార్లు వాయిదా వేస్తూ వచ్చారు. వారం కిందట భారీ అంచనాలతో హరిహర వీరమల్లు.. ఇప్పుడు చల్లబడ్డాడు. వీరమల్లుపై మిక్స్ డ్ టాక్ ఉండటంతో ఆ మూవీకి ఆదరణ తగ్గుతోంది. పైగా పదిహేను రోజుల దాకా పెద్ద సినిమాలు లేవు. కింగ్ డమ్ మీద ట్రైలర్ తో భారీగా అంచనాలు పెరిగాయి. టికెట్ రేట్లు- కూడా కొంత వరకు ఏపీలో పెంచారు. కాబట్టి రేట్ల విషయంలో పెద్దగా నెగెటివిటీ- లేదు. సితార సంస్థకు బలమైన బ్యాక్ గ్రౌండ్ ఉంది. అనిరుధ్ వల్ల తమిళ్ లో మార్కెట్ ఏర్పడింది. పైగా గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్ వల్ల మూవీపై పాజిటివ్ వైబ్స్ పెరిగాయి. ఇలా అన్ని రకాలుగా కింగ్ డమ్ కు మంచి వాతావరణం ఏర్పడింది. ఏ మాత్రం హిట్ టాక్ వచ్చినా వసూళ్లు భారీగా పెరుగుతాయి. అందులో నో డౌట్. పైగా గురువారం రిలీజ్ అవుతోంది కాబట్టి లాంగ్ వీకెండ్ దొరికింది. ప్రస్తుతం థియేటర్లలో వీరమల్లు, మహావతార్ ఆడుతున్నాయి. వీరమల్లు జోరు తగ్గింది. మహావతార్ ఉన్నా మాస్ ఆడియెన్స్ కింగ్ డమ్ వైపే చూస్తున్నారు. కాబట్టి కొంచెం హిట్ టాక్ తెచ్చుకున్నా విజయ్ కెరీర్ కు ఇది బూస్ట్ అవుతుంది.



# లాంగ్ గ్యాప్ తరవాత తెలుగు చిత్రలకు సమంత రెడీ

సమంత లాంగ్ గ్యాప్ తర్వాత మరో తెలుగు సినిమా చేసేందుకు రెడీ అయింది. గత కొంత కాలంగా బాలీవుడ్ మోజులో టాలీవుడ్ ను పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇటీవల నిర్మాతగా మరో అవతారం ఎత్తి తొలి ప్రయత్నంగా అందరు కొత్త నటీనటులతో ' శుభం' అనే చిన్న సినిమాను నిర్మించింది. థియేటర్స్ లో అంతగా మెప్పించని ఈ సినిమా ఓటీటీలో కాస్త సందడి చేసింది. సినిమా నిర్మాణంలో తొలి పెట్టుబడి పెట్టిన సమంతకు ఓటీటీ రూపంలో బాగానే గిట్టు-బాటు- అయింది. మంచి లాభాలు చూసింది. కానీ శుభం కు ముందు సమంత నిర్మాణంలో ఓ సినిమా స్టార్ట్ చేసింది. ఆ సినిమాలో తానె స్వయంగా నటిస్తూ నిర్మిస్తోంది. ఈ చిత్రానికి బేబీ, అలా మొదలైంది చిత్రాల దర్శకురాలు నందిని రెడ్డి దర్శకత్వం వహించనుంది. గతంలో వీరిద్దరి కాంబోలో 2019లో వచ్చిన ఓ బేబీ సూపర్ హిట్ గా నిలిచింది. గతేడాది సమంత బర్త్ డే సందర్భంగా ' మా ఇంటి బంగారం' అనే సినిమా అనౌన్స్ చేసారు. కానీ వివిధ కారణాల వలన ఈ సినిమాను చాలా కాలంగా పక్కన పెట్టేసింది సమంత. అప్పట్లో రిలీజ్ చేసిన గ్లిమ్స్ లో నందిని రెడ్డి - సమంత ఈ సారి వైలెంట్ జానర్ లో వస్తున్నారు అని హింట్ కూడా ఇచ్చారు. అయితే చాలా కాలంగా ఆగిన ఈ సినిమా తిరిగి షూటింగ్ స్టార్ట్ చేసుకోనుంది. ఈ ఏడాది సెప్టెంబరు లో షూట్ స్టార్ట్ చేయబోతున్నారు. షూటింగ్ త్వరగా ఫినిష్ చేసి వచ్చే ఏడాది సమ్మర్ లో రిలీజ్ చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు.

# గట్టి ప్లానింగ్ తో బెల్లంకొండ..?



బెల్లంకొండ శ్రీనివాస్ రీసెంట్ గా భైరవం సినిమాతో ప్రేక్షకులను పలకరించాడు. యువ హీరోల్లో మాస్ ఇమేజ్ తెచ్చుకున్న బెల్లంకొండ శ్రీనివాస్ చేస్తున్న సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా తన వరకు ది బెస్ట్ ఇస్తున్నాడు. భైరవం తర్వాత బెల్లంకొండ శ్రీనివాస్ రెండు క్రేజీ సినిమాలతో వస్తున్నాడు. ఆ రెండు సినిమాలు కూడా రెండు డిఫరెంట్ స్టోరీస్ తో వస్తున్నాయి. సాగర్ చంద్ర డైరెక్షన్ లో టైసన్ నాయుడు.. సాగర్ చంద్ర డైరెక్షన్ లో టైసన్ నాయుడు సినిమా వస్తుంది. సాగర్ చంద్ర టాలెంటెడ్ డైరెక్టర్.. అతనితో బెల్లంకొండ చేస్తున్న సినిమా కూడా అంచనాలకు తగినట్టుగానే ఉంటుందని టాక్. సినిమాలో హీరో ఒక పవర్ ఫుల్ పోలీస్ రోల్ లో నటిస్తున్నాడు. ఈ సినిమా డిఫరెంట్ ట్రీట్మెంట్ తో వస్తుందని తెలుస్తుంది. ఇక ఈ సినిమాతో పాటు కిష్కింధపురి చేస్తున్నాడు.ఈ సినిమాను కార్తీక్ డైరెక్ట్ చేస్తున్నాడు. డిఫరెంట్ కాన్సెప్ట్ తో హర్రర్ నేపథ్యంతో ఈ సినిమా వస్తుంది. ఈ సినిమాపై కూడా బెల్లంకొండ బాబు సూపర్ కాన్ఫిడెంట్ గా ఉన్నాడట. ఈ రెండు సినిమాల విషయంలో మేకర్స్ పర్ఫెక్ట్ ప్లాన్ తో వస్తున్నారని తెలుస్తుంది. కిష్కింధపురి సినిమాలో అనుపమ హీరోయిన్ గా నటిస్తుంది. టైసన్ నాయుడులో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ హీరోయిన్ గా చేస్తుంది. ప్రతి సినిమాకు తను ఫుల్ ఎఫర్ట్స్ .. బెల్లంకొండ శ్రీనివాస్ ప్రతి సినిమాకు తను ఫుల్ ఎఫర్ట్స్ పెట్టి ఆడియన్స్ ని అలరించాలని చూస్తున్నాడు. ఐతే ఫలితాలు కొన్నిసార్లు పాజిటివ్ గా ఉన్నా లేకపోయినా తన టార్గెట్ రీచ్ అయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదన్నట్టుగా ప్రయత్నిస్తున్నాడు శ్రీనివాస్. భైరవం తో మంచు మనోజ్, నారా రోహిత్ తో కలిసి పనిచేశాడు బెల్లంకొండ హీరో. ఫ్యూచర్ లో కూడా మల్టీస్టారర్ సినిమాలకు ఎప్పుడు రెడీ అన్నట్టు చెబుతున్నాడు. బెల్లంకొండ హీరో నుంచి రాబోతున్న ఈ రెండు సినిమాలు ఆడియన్స్ కి మంచి ట్రీట్ అందిస్తాయని తెలుస్తుంది. టైసన్ నాయుడు, కిష్కింధపురి ఈ రెండు కూడా రెండు డిఫరెంట్ కథలతో ఆడియన్స్ ని అలరించడానికి రెడీ అవుతున్నాయి. ఒక మాస్ హిట్ కొట్టి తన స్టామినా ఇది అని ప్రూవ్ చేసుకోవాలని బెల్లంకొండ హీరో ట్రై చేస్తున్నాడు. రాబోతున్న ఈ రెండు సినిమాలు బెల్లంకొండ హీరో కలని నిజం చేసేలా ఉన్నాయి. అదే జరిగితే బెల్లంకొండ మాస్ ఆడియన్స్ సూపర్ హ్యాపీ అని చెప్పొచ్చు.